Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 301
పేజీలు : 3
బుధవారం 3.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



www.tmedia.net.in
డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ముందుకు సాగుతున్న
Digital, tmedia.net.in
Editor : Nagamalli Murali Krishna
★ సామాజికం... ప్రజల పక్షంగా... ★
కేంద్ర ప్రభుత్వ ఐటీ ఎథిక్స్ కోడ్‌కు అనుగుణంగా నడుస్తున్న
T MEDIA E-PAPER
ANNIVERSARY Celebration
మెయిన్ ఎడిషన్ | సామాజికం... ప్రజల పక్షంగా... | ప్రజా స్వరం - మా ధ్యేయం
ఈ పేపర్‌కు జిల్లా వారీగా ఫ్రాంచైజీలు ఇవ్వబడుతున్నాయి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి. కాల్ చేయండి: 8919710365
సంచిక : 255
సంపుటి : 8
పేజీలు : 3
SCAN TO VISIT
GSTIN 36FDKPS1308P1ZX
Analytics ID UA-194163459-1
Domain ID DC7812B9B3101414BB98847D724E4B83A-IN
నిజాయితీగా... నమ్మకంతో... సమాజం కోసం... ప్రజల పక్షంగా...
Following IT Ethics Code of Government of India | www.tmedia.net.in | /tmediadigital


## "పుట్టుక నీది.. చావు నీది,

# బతుకంతా దేశానిది

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి
- మూడంచెల అభివృద్ధి వ్యూహాన్ని అమలు
- స్వప్నాన్ని నిజం చేసిన మన్మోహన్ , సోనియా






**టి మీడియా, జూన్ 2 , హైదరాబాద్ బ్యూరో:** స్వరాష్ట్ర అస్తిత్వం కోసం దశాబ్దాల ఉద్యమ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల చరిత్రను స్మరిస్తూ, తెలంగాణను అభివృద్ధి చేసుకుని ప్రపంచానికే గేట్‌వేగా నిలబెట్టాలన్న స్వప్నం కోసం మనమంతా పునరంకితమవుదామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. భద్రతా దళాల కవాతు, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలు, వారు ప్రదర్శించిన తెగువను స్మరించుకున్నారు. రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తూ తెలంగాణ సమ్మిళిత, సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం తీసుకున్న సంకల్పం, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో ప్రజల అండదండలు, సహకారం ఉండాలని కోరారు. డిసెంబర్ 7, 2023 న బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి ప్రతిక్షణం తెలంగాణ హితమే పరమార్థంగా, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, పేదరికం నిర్మూలనే ప్రాధాన్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని అందుకు స్ఫూర్తిగా "పుట్టుక నీది.. చావు నీది, బతుకంతా దేశానిది" అన్న ప్రజా కవి కాళోజీ మాటలను ఉటంకించారు.

స్వరాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసిన ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కి, ఆనాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ కి ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నామని, రైతులు, యువత, ఆడబిడ్డల ఆకాంక్షలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద వర్గాల సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధన కోసం గడిచిన రెండున్నరేళ్లుగా అమలు చేస్తున్న పథకాలను ప్రస్తావించారు. తెలంగాణ రైజింగ్ -2047 దార్శనికత, రాష్ట్రం మొత్తానికి ఒకే మాస్టర్ ప్లాన్ రూపొందించడం దేశంలో ఎక్కడా లేదని, తెలంగాణను క్యూర్ , ప్యూర్ , రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించి మూడంచెల అభివృద్ధి వ్యూహాన్ని అనుసరిస్తున్నామని ఆ ప్రణాళికను వివరించారు. తెలంగాణకు అత్యంత కీలక ఆధారమైన వ్యవసాయం. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, అనుబంధ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో వరి, మొక్కజొన్న, పత్తి పంటల విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. విద్య ఒక్కటే పేదరికాన్ని రూపుమాపగలదని విశ్వసిస్తున్నాను. తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల వరకు ప్రతి ప్రయత్నంలో విద్యా వ్యవస్థ బలోపేతం, విద్యార్థులకు నైపుణ్యం, పాఠశాలల్లో అత్యున్నత మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నాం. ఇప్పటికే రాష్ట్రంలోని 1362 ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు అందుబాటులోకి తెచ్చాం. ఈ ఏడాది కొత్తగా 2769 స్కూళ్లలో ప్రీ-ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేస్తున్నాం. ఈ ఏడాది రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ పథకాన్ని అమలు చేస్తాం. ప్రస్తుతం పాఠశాలల్లో ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకు విస్తరిస్తున్నాం. ఇది నా ఇల్లు అని పేదవాడు ధైర్యంగా, ఆత్మగౌరవంగా బతికే పరిస్థితి తెస్తున్నాం. అందుకే మొదటి ఏడాదే రూ. 22 వేల 500 కోట్లు కేటాయించి, 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. గత ఏడాది ఫిబ్రవరిలో ఈ పథకం ప్రారంభించుకున్నాం. కేవలం 13 నెలల కాలంలోనే రాష్ట్రంలో లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయింది. సెప్టెంబర్ 17వ తేదీ ప్రజాపాలన దినోత్సవం నాటికి మిగతా రెండు లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం. పేదవాడికి సొంతిల్లు ఆత్మగౌరవం ఐతే, రేషన్ కార్డు ఆహార భద్రత. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల 12 వేల కొత్త కార్డులను జారీ చేశాం. ప్రస్తుత రేషన్ కార్డుల్లో 19 లక్షల 44 వేల కొత్త సభ్యుల పేర్లను చేర్చాం. తద్వారా రాష్ట్రంలో 3 కోట్ల 38 వేల మంది ఈరోజు సన్న బియ్యం భోజనం చేయగలుగే పరిస్థితి కల్పించాం.

రాష్ట్రంలో పనిచేస్తున్న దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్ల ఉద్యోగాలకు, జీవితాలకు ఇన్నాళ్ళూ భద్రత లేదు. వారి ఉద్యోగ భద్రత కోసం ఒక చట్టం చేశాం. ఇందులో రాహుల్ గాంధీ గారి చొరవకు నేను అభినందనలు తెలుపుతున్నాను. అమరవీరులు, పోరాటయోధులే తెలంగాణ రాష్ట్రం. వారి త్యాగాలకు విలువలేని రాష్ట్రం జీవం లేని శరీరం లాంటిదని నేను భావిస్తాను. అందుకే తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన యోధులను గుర్తించి, వారికి, వారి కుటుంబాలకు తగిన న్యాయం చేయాలన్న లక్ష్యంతో ఇటీవలే శ్రీ కె.కేశవరావు, శ్రీ కోదండరాం గారి నాయకత్వంలో అధికారికంగా ఒక కమిటీని నియమించాం. కమిటీ నివేదిక ఆధారంగా తెలంగాణ పోరాట యోధులందరినీ సముచిత రీతిన సత్కరించి, వారిపట్ల మా చిత్తశుద్ధిని చాటుకుంటాం. పదేళ్లుగా నిలిచిపోయిన సినిమా అవార్డులను తిరిగి ప్రారంభించుకున్నాం. మన సంస్కృతికి, మన అస్తిత్వానికి చిహ్నమైన ప్రజా గాయకుడు గద్దరన్న పేరుతో ఈ అవార్డులను ఇవ్వడం ద్వారా తెలంగాణ చరిత్రను, సంస్కృతిని సుసంపన్నం చేసే ప్రయత్నం చేస్తున్నాం. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేస్తున్నాం. మీ అందరి సహకారం. ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామన్న విశ్వాసం నాకు ఉంది. అని ముఖ్యమంత్రి గారు ముగించారు.

---

### తెలంగాణలో..

# జనసేన ఉంటుంది

- మేం పోటీచేసి తీరుతాం : పవన్‌కల్యాణ్
- మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు



**టి మీడియా, జూన్ 2 , హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణలో జనసేన ఉంటుందని, తాము పోటీచేసి తీరుతామని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. 2029 ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని తెలిపారు. పునర్నిర్మాణ సభ పేరు మా నేతలు పెట్టారని, తాను పెట్టలేదని తెలిపారు. హైదరాబాద్?లోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తాను తెలంగాణకు వ్యతిరేకిని కాదని విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశామని గుర్తుచేసుకున్నారు. తెలంగాణపై తమది కొత్తగా వచ్చిన ప్రేమ కాదని, ప్రత్యేక రాష్ట్రం కావాలన్న వాదన కంటే ముందే తాము తెలంగాణ గురించి మాట్లాడామని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలలా తిరిగిన వ్యక్తిని అని పవన్‌కల్యాణ్ తెలిపారు. ఇప్పుడు తనను విమర్శించే వాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో ఎప్పుడూ తిరగలేదని, తాను తిరిగానని అన్నారు. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చానని, పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పానని పేర్కొన్నారు. రాహుల్, ప్రియాంక దక్షిణాదిలో ఎక్కడైనా పోటీ చేయవచ్చా? పవన్ ప్రశ్నించారు. ఇందిరాగాంధీ మెదక్‌లో పోటీ చేశారని గుర్తు చేశారు. ప్రాంతీయ వాదమే, కాంగ్రెస్ వాదమా?, కాంగ్రెస్ పార్టీకి ఒక పద్ధతి అంటూ ఉందా?, జాతీయ పార్టీ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా?, ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తీసుకుని వెళ్లాలా? అంటూ పలు ప్రశ్నలు సంధించారు. పాశం యాదగిరి వంటి వారు కూడా తనను తిడితే బాధేసిందని అవేదన వ్యక్తం చేశారు. ఇదే ఇంట్లో పాశం యాదగిరితో గతంలో చాలాసార్లు చర్చించానని గుర్తు చేశారు. మీరు భయపెట్టే కొద్దీ మా గుండె మరింత గట్టిపడుతుందని అన్నారు. తెలంగాణ నేల నేర్పించిన విలువలనే పార్టీ సిద్ధాంతాలుగా పెట్టుకున్నానని తెలిపారు. ప్రాంతీయత పేరుతో జాతీయవాదాన్ని బలహీనపరిస్తే జనసేన అంగీకరించదని స్పష్టం చేశారు. ప్రాంతీయవాదం తీసుకువస్తే దేశ సుస్థిరత దెబ్బతింటుందని అన్నారు. ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరమని వెల్లడించారు.

---

### అమెరికాలో 30 మంది

# భారతీయుల అరెస్టు


### అక్రమంగా నివసిస్తూ ట్రక్ డ్రైవర్లుగా పని

**టి మీడియా, జూన్ 2 , ఢిల్లీ బ్యూరో :**

అమెరికాలో అక్రమంగా నివసిస్తూ వాణిజ్య ట్రక్ డ్రైవర్లుగా పనిచేస్తున్న 30 మంది భారతీయులను అధికారులు అరెస్టు చేశారు. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో వీరు పట్టుబడ్డారు. ఫెడరల్ చట్టాల ప్రకారం వీరిని త్వరలోనే స్వదేశాలకు పంపించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అరిజోనా రాష్ట్రంలోని యుమా సెక్టార్ బోర్డర్ పట్రోల్ బృందాలు మే 11 నుంచి 15 వరకు 'ఆపరేషన్ చెక్‌మేట్' పేరుతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాయి. ఈ చర్యల్లో అమెరికాలో అక్రమంగా ఉంటున్న 52 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన 52 మందిలో 36 మంది సెమీ-ట్రక్ డ్రైవర్లుగా పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో 30 మంది భారతీయులు కాగా, మిగిలిన ఆరుగురు మెక్సికో, ఎల్ సాల్వడార్, రష్యా దేశాలకు చెందినవారు. వీరిలో కొందరు కాలిఫోర్నియా, న్యూయార్క్, వాషింగ్టన్, వర్జీనియా రాష్ట్రాల్లో జారీ చేసిన కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉన్నట్లు తేలింది. మరికొందరి వద్ద ఎలాంటి డ్రైవింగ్ లైసెన్సు కూడా లేదని అధికారులు వెల్లడించారు.

### చెల్లుబాటు కాని పత్రాలతో ఉద్యోగాలు

అధికారుల విచారణలో ఎక్కువ మంది వద్ద ఉద్యోగ అనుమతి పత్రాలు (ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్స్) ఉన్నప్పటికీ, అవి ప్రస్తుతం చెల్లుబాటు కానివిగా మారినట్లు తేలింది. ఈ పత్రాలు గతంలో జారీ అయినప్పటికీ వాటి గడువు ముగిసిందని లేదా నిబంధనల ప్రకారం చెల్లవని అధికారులు పేర్కొన్నారు. దీంతో వారంతా అమెరికా వలస చట్టాలను ఉల్లంఘించినట్లుగా నిర్ధారించి, ఫెడరల్ నిబంధనల మేరకు తదుపరి చర్యలు ప్రారంభించారు.




### ట్రంప్ ప్రభుత్వ కఠిన వైఖరి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ హయాంలో విదేశీ డ్రైవర్ల నియామకాలపై మరింత కఠిన నిబంధనలు అమలులోకి వచ్చాయి. అర్హతలు లేని విదేశీయులు కమర్షియల్ ట్రక్కులు, బస్సులు నడిపేందుకు అవసరమైన లైసెన్సులు పొందకుండా చర్యలు తీసుకోవాలని అమెరికా రవాణా శాఖ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. అక్రమ వలసలను అరికట్టడం, ప్రజా భద్రతను పెంపొందించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది.

### ఇటీవల పెరిగిన ఆందోళనలు

గత కొన్ని నెలలుగా అమెరికాలో భారతీయ మూలాలున్న కొంతమంది ట్రక్ డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యారనే ఆరోపణలతో అరెస్టవడం చర్చనీయాంశమైంది. కొన్ని ఘటనల్లో ప్రాణనష్టం కూడా సంభవించడంతో వాణిజ్య వాహనాల డ్రైవర్ల అర్హతలు, వలస హోదాపై అమెరికా అధికారులు మరింత దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ఆపరేషన్ చెక్‌మేట్‌లో పెద్ద సంఖ్యలో భారతీయులు పట్టుబడటం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం అరెస్టయిన వారందరిపై వలస చట్టాల ప్రకారం ప్రక్రియ కొనసాగుతుండగా, త్వరలోనే వారిని వారి స్వదేశాలకు పంపించే అవకాశం ఉందని అమెరికా అధికారులు తెలిపారు. ఇక 2025లో 3,800మందికి పెగా భారతీయులను అమెరికా డిపోర్ట్ చేసినట్లు ఈ ఏడాది ప్రారంభంలో ప్రభుత్వం రాజ్యసభకు తెలిపింది.

---

### రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం

**టి మీడియా, జూన్ 2 , హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ. 22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు.



శ్రీకాంతాచారి విగ్రహానికి మంత్రి నివాళి

నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్?లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్?రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరి కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానెప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.

# నల్లమల అడవుల్లో 'ఎలివేటెడ్ కారిడార్'

**• వన్యప్రాణుల రక్షణే ధ్యేయంగా సరికొత్త మార్గం**

**టీ మీడియా, జూన్ 2, కర్నూలు :**

నల్లమల కొండల నడుమ కొలువై ఉన్న శ్రీశైల మల్లన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు, ఘాట్ రోడ్డు ఏకైక దారి. నిరంతరం పెరుగుతున్న భక్తుల రద్దీని తట్టుకుంటూనే, అభయారణ్యంలోని వన్యప్రాణుల మనుగడకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా జాతీయ రహదారి-765 పై పెద్దా దోర్నాల నుంచి శ్రీశైలం వరకు ఒక అత్యాధునిక 'ఎలివేటెడ్ కారిడార్' (ఎత్తైన రహదారి) నిర్మించాలని నిర్ణయించారు.

**ప్రస్తుత ఆంక్షలు - ఇబ్బందులు**

ఘాట్ రోడ్డులో వాహనాల రాకపోకలను ఉదయం 6:00 గంటల నుంచి రాత్రి 9:00 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు. జంతువుల రక్షణ: ఇది నిర్దేశిత వన్యప్రాణి సంరక్షణ కేంద్రం కావడంతో, రాత్రి వేళల్లో అటవీ జంతువుల సంచారానికి ఆటంకం కలగకుండా ఈ ఆంక్షలు అమలులో ఉన్నాయి.

భక్తుల అవస్థలు: రోజురోజుకూ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. రాత్రి వేళల్లో ప్రయాణించే వెసులుబాటు లేకపోవడంతో యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఎలివేటెడ్ కారిడార్ - పరిష్కారం ద్వంద్వ ప్రయోజనం**

వన్యప్రాణులకు గానీ, భక్తులకు గానీ ఎటువంటి ఇబ్బంది



కలగకుండా ఉండటమే ఈ ప్రాజెక్టు ముఖ్య లక్ష్యం.

నిరంతర ప్రయాణం

ఈ ఎత్తైన రహదారి నిర్మాణం పూర్తయితే వన్యప్రాణులు కింద స్వేచ్ఛగా తిరుగుతాయి. భక్తులు పైనుంచి సురక్షితంగా ప్రయాణించవచ్చు. రాత్రి ప్రయాణాలకు వీలు: భవిష్యత్తులో రాత్రి వేళల్లో కూడా భక్తులు శ్రీశైలానికి చేరుకునే అవకాశం లభిస్తుంది.

**అధ్యయనం**

ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై, పర్యావరణంపై చూపే ప్రభావంపై సమగ్ర అధ్యయనం నిర్వహించేందుకు ప్రభుత్వాలు 'భారత వన్యప్రాణి సంస్థ' సహాయాన్ని కోరాయి. వారి నివేదిక ఆధారంగా తదుపరి అడుగులు పడనున్నాయి.

వన్యప్రాణులకు ఎటువంటి హాని కలగకుండా నల్లమల వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల గుండా విస్తరించి ఉంది. ఈ సంరక్షణ కేంద్రం పరిధిలో, ఆంధ్రప్రదేశ్ వైపున పెద్దా దోర్నాల నుంచి శ్రీశైలం వరకు 41.39 కి.మీ మేర, తెలంగాణ వైపున బ్రహ్మణపల్లి నుంచి శ్రీశైలం జలాశయం వరకు 45.35 కి.మీ మేర రహదారి విస్తరించి ఉంది. ఇప్పుడు ఈ రెండు విభాగాలను కలుపుతూ మొత్తం 86.74 కి.మీ దూరంతో కూడిన ఒక ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇటువంటి ఎత్తైన వంతెన నిర్మాణానికి చాలా తక్కువ అటవీ భూమి అవసరమవుతుంది, ఎందుకంటే ఈ నిర్మాణం ప్రధానంగా స్తంభాల పై ఆధారపడి ఉంటుంది. పెద్దా దోర్నాల మార్గంలో ముఖ్యంగా తుమ్మల బైలు ,చిన్నారుట్ల ప్రాంతాలలో పులుల సంచారం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన చర్యలపై అధ్యయనం నిర్వహించేందుకు ఒక 'భారత వన్యప్రాణి సంస్థ'బృందం సిద్ధమైంది. ఈ బృందం రూపొందించిన నివేదికను 'జాతీయ వన్యప్రాణి మండలి'కి సమర్పిస్తారు. ఈ ప్రక్రియ ద్వారా అవసరమైన అనుమతులు వేగంగా లభిస్తాయని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయిన తర్వాత వాహనాలు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ఏ సమయంలోనైనా చేరుకునే వెసులుబాటు కలుగుతుంది.

## మున్సిపాలిటీలో తెలంగాణ అవతరణ దినోత్సవం

**ఈ మీడియా, జూన్ 2 ,ఆత్మకూర్:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జి. నాగమణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జి. నాగమణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో ఆత్మకూర్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ శ్రీ ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం అనేది ప్రజల ఆత్మగౌరవ పోరాటమని, రాష్ట్ర ఆవిర్భావం తెలంగాణ ప్రజల చిరకాల స్వప్న సాకారమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపే రోజని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర ఎంతో కీలకమని, పారిశుద్ధ్యం, పచ్చదనం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పనలో ఆత్మకూర్ మున్సిపాలిటీ నిరంతరం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి అనుగుణంగా మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, సిబ్బంది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లను మనుషులుగా చూడాలి

**• సీఐటీయూ నాయకుల డిమాండ్**

**టీ మీడియా,జూన్ 2 ,రైల్వే కోడూరు:**

ఆశా వర్కర్లను రాత్రి వేళల్లో విధులకు హాజరు కావాలని ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ) లేకుండానే అధికారులు ఆదేశించడం తక్షణమే నిలిపివేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు సిహెచ్. చంద్రశేఖర్ మరియు ఆర్. వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం రైల్వే కోడూరులోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టపగలే మహిళల భద్రత ప్రశ్నార్థకంగా ఉన్న పరిస్థితుల్లో ఆశా వర్కర్లను రాత్రి వేళల్లో విధులకు పిలవడం అన్యాయమని వారు పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయకుండా, గౌరవ వేతనం పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరీ చేయిస్తున్నాయని విమర్శించారు. ఆశా వర్కర్లకు నెలకు రూ. 26,000 కనీస వేతనం చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులతో సమాన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న రూ. 10,000లోనే సుమారు రూ. 4,000 వరకు ప్రయాణ ఖర్చులకే వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. వేతనాలను ప్రతి నెలా సకాలంలో




చెల్లించడంతో పాటు టీఏ, డీఏ, చెల్లించాలని, వారాంతపు సెలవులు, ఇతర సెలవు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే నాణ్యమైన మొబైల్ ఫోన్లు, యూనిఫాంలు అందించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలని, దహన సంస్కార ఖర్చుల కోసం రూ. 20,000, మరణ బీమా కింద రూ. 10 లక్షలు చెల్లించాలని కోరారు. అదేవిధంగా ఆశా వర్కర్లకు 8 గంటల పని హక్కు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి పి. జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ ఎక్కి యువకుడి హైడ్రామా

**• ప్రాణాలకు తెగించిన కానిస్టేబుల్!**

**టి మీడియా, జూన్ 2 , రాజన్న సిరిసిల్ల:**

జిల్లా కేంద్రంలో మంగళవారం (జూన్ 02) ఓ యువకుడు మున్సిపల్ వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుల మందు తాగి, ట్యాంక్ పైనుంచి దూకేస్తానంటూ సదరు యువకుడు చేసిన హంగామాతో ఆ ప్రాంతంలో ఉత్కంఠ నెలకొంది. అయితే, పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి, చాకచక్యంగా అతడిని రక్షించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడ మండలంలోని శాత్రాజుపల్లె గ్రామానికి చెందిన అశోక్ అనే యువకుడు గత కొంతకాలంగా కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. తన భార్యతో తనకు విడాకులు వచ్చేలా రమేష్ అనే వ్యక్తి కుట్ర పన్నాడని అశోక్ ఆరోపించాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన అతడు, మొదట పురుగుల మందు సేవించాడు. ఆ తర్వాత సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న మున్సిపల్



వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి దూకేస్తానంటూ కేకలు వేశాడు. అశోక్ ట్యాంక్ పైనుంచి దూకేందుకు ప్రయత్నించడం చూసి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కింద సేఫ్టీ నెట్లు ఏర్పాటు చేస్తూనే, అశోక్‌ను కిందికి దింపేందుకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే, తాను ఇప్పటికే పురుగుల మందు తాగానని, ఎలాగూ కొద్దిసేపట్లో చనిపోతానంటూ అశోక్ పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. కిందికి దూకేందుకు అడుగులు వేయడంతో పరిస్థితి అత్యంత ఉద్రిక్తంగా మారింది. సమయం గడుస్తున్న కొద్దీ అశోక్ ఒంట్లో విషం పాకే ప్రమాదం ఉండటంతో ఎస్బీ కానిస్టేబుల్ శ్రీనివాస్ ప్రాణాలకు తెగించి సాహసం చేశారు. అశోక్ గమనించకుండా చాకచక్యంగా వాటర్ ట్యాంక్ పైకి ఎక్కారు. అశోక్ వెనుక వైపు నుంచి మెరుపు వేగంతో దూసుకెళ్లి, అతడిని గట్టిగా పట్టుకున్నారు. అదే సమయంలో మరికొందరు పోలీసులు కూడా పైకి చేరుకుని యువకుడిని పూర్తిగా తమ అదుపులోకి తీసుకున్నారు. సురక్షితంగా కిందికి దించిన వెంటనే అశోక్‌ను ఫైర్ ఇంజిన్ వాహనంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు తక్షణమే అత్యవసర చికిత్స అందించడంతో ప్రస్తుతం అశోక్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. సమయానికి స్పందించి, ధైర్యసాహసాలతో ఓ యువకుడి ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను, సిరిసిల్ల పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులతో పాటు స్థానిక ప్రజలు అభినందనలతో ముంచెత్తుతున్నారు

## 70 ఏళ్ల కామాంధుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

**టి మీడియా, జూన్ 2 , హైదరాబాద్:**



సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో ( కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన 70 ఏళ్ల మహ్మద్ జమీరుద్దీన్‌ను దోషిగా తేల్చిన హైదరాబాద్‌లోని ౹×× అదనపు సెషన్స్ జడ్జి, పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఈ తీర్పును ప్రకటించారు. 2023 మే 11న గుల్షన్ ఇక్బాల్ కాలనీలోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చిన ఓ మైనర్ బాలిక పాలు ప్యాకెట్ కొనుగోలు చేసేందుకు స్థానిక కిరాణా దుకాణానికి వెళ్లింది. ఈ సమయంలో దుకాణ యజమాని మహ్మద్ జమీరుద్దీన్ బాలికను లోపలికి పిలిచి లైంగిక దాడికి పాల్పడటంతో పాటు అశ్లీల వీడియోలు చూపిస్తూ బెదిరింపులకు గురిచేశాడు. బాధితురాలు ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై మొదట చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, అనంతరం అధికార పరిధి నిబంధనల ప్రకారం కేసును సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. అనంతరం పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు.. ఐపీసీ సెక్షన్ 376(2)(ట)తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 3, 4 కింద నేరం రుజువైందని నిర్ధారించింది. సోమవారం జూన్ 01వ తేదీన కోర్టు తుది తీర్పు వెలువరించింది. దీంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 5 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి, ప్రస్తుతం సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పి. శివచంద్ర, అలాగే కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎ. రామ్ రెడ్డి, జె. రామకృష్ణల సేవలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు. సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచిన లీగల్ సపోర్ట్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు కూడా ప్రశంసలు అందుకున్నారు.

## ఉద్యమ కారులకు సన్మానం

**టీ మీడియా, జూన్ 2, పెబ్బేరు:**



పెబ్బేరు పట్టణంలోని మున్సిపాలిటీ ఆఫీసు లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానం చేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్రా ఎల్లారెడ్డి అంతేకాకుండా తెలంగాణ ఉద్యమ కాలంలో వాళ్లు పడ్డ కష్టనష్టాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్రా ఎల్లారెడ్డి వార్డు కౌన్సిలర్ లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెహికల్ ఇన్‌స్పెక్టర్ కు సన్మానం

**టీ మీడియా, జూన్ 2 పెబ్బేరు:**



పెబ్బేరు మోటార్ వాహన తనిఖీ అధికారి వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవ్ రావు బదిలీపై వెళ్తున్న సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆయనను ఘనంగా సన్మానించారు మంగళవారం మోటార్ వాహన తనిఖీ కార్యాలయంలో చైర్మన్ ఆయనకు పూలమాల శాలువా కప్పి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూవాసుదేవ్ రావు పెబ్బేరులో అందించిన సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు విధి నిర్వహణలో ఆయన ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తూ ప్రజలకు వాహనదారులకు అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు కొత్త ప్రాంతంలో కూడా ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు మోతే రాములు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ బుర్రమోని రాములు యాదవ్ శ్రీనివాస్ గౌడ్ జమ్ములాచారి కిషోర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**టీ మీడియా, జూన్ 2 పెబ్బేరు:**




పెబ్బేరు పట్టణంలోని శభాష్ చౌక్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ అమర వీరులందరికీ శత కోటి వందనాలు తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బా జ పా సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూల్యాంకనంపై ముదురుతున్న వివాదం

**రంగంలోకి కేంద్ర విద్యా శాఖ**

**టి మీడియా, జూన్ 2 , ఢిల్లీ బ్యూరో :**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 12వ తరగతి ఫలితాల చుట్టూ వివాదం రోజురోజుకూ ముదురుతోంది. కొత్తగా ప్రవేశపెట్టిన 'డిజిటల్ ఆన్-స్క్రీన్ మార్కింగ్' విధానం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంలో పడేసిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో, టెండర్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కేంద్ర విద్యా శాఖ అంతర్గత దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ వివాదంలో ప్రధానంగా 'కోఎంప్ట్ ఎడ్యుటెక్' అనే సంస్థ పేరు వినిపిస్తోంది. ఈ కంపెనీకి లబ్ధి చేకూర్చేలా టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా మార్చారని కేంద్ర విద్యా శాఖ అనుమానిస్తోంది. ఆ సంస్థకు సంబంధించిన రికార్డులను అధికారులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, గతంలో తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల గందరగోళంలో చిక్కుకున్న 'గ్లోబరీనా' సంస్థే.. ఇప్పుడు పేరు మార్చుకుని 'కోఎంప్ట్ ఎడ్యుటెక్'గా అవతరించినట్లు దర్యాప్తులో తేలింది. ఇంతటి వివాదాస్పద చరిత్ర ఉన్న సంస్థకు కీలకమైన సీబీఎస్ఈ బోర్డు పరీక్షల మూల్యాంకన బాధ్యతలను ఎలా అప్పగించారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈసారి 12వ తరగతి ఉత్తీర్ణత శాతం ఒక్కసారిగా 85




శాతానికి పడిపోవడం విద్యార్థులను, తల్లిదండ్రులను విస్మయానికి గురిచేసింది. ఓ ఎస్ ఎం విధానంలో జరిగిన లోపాల వల్ల సప్లిమెంటరీ షీట్లపై మార్కులు వేయకపోవడం, రాసిన సమాధానాలకు పొంతన లేని మార్కులు కేటాయించడం వంటి ఘటనలు వెలుగుచూశాయి. ఇది కేవలం వ్యవస్థాత్మక లోపమా? లేక టెండర్ల కేటాయింపులో జరిగిన అవినీతి వల్ల తలెత్తిన సాంకేతిక సామర్థ్య లోపమా? అన్న కోణంలో విచారణ సాగుతోంది.

విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవ్వడంతో,ఎట్టకేలకు మార్కుల పునఃపరిశీలన కోసం ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించింది. షెడ్యూల్ ప్రకారం ముందుగానే ప్రారంభం కావాల్సి ఉన్నా, సాంకేతిక కారణాలతో ఆలస్యంగా మంగళవారం (జూన్ 02) అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే 4 లక్షలకు పైగా విద్యార్థులు తమ జవాబు పత్రాల స్కాన్ చేసిన కాపీల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. దరఖాస్తు ప్రక్రియలో గందరగోళం లేకుండా ఉండేందుకు ఒక డెమో వీడియోను కూడా విడుదల చేసింది. లక్షలాది మంది విద్యార్థుల మార్కుల్లో తేడాలు రావడం, రీవాల్యుయేషన్ వరకు పరిస్థితి వెళ్లడంతో దేశవ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తాయి. పేపర్లలో సప్లిమెంటరీ షీట్స్ మీద మూల్యాంకనం లేకపోవడం, మార్కింగ్ విషయంలో తేడాలు కనిపించాయంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, వెరిఫికేషన్‌లో భాగంగా విద్యార్థులు పొందిన ఆన్సర్ షీట్లలో తాము రాసిన వాటికి పొంతన లేవనే ఆరోపణలు వచ్చాయి. ఈ మొత్తం వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఇప్పటికే నిరసనలు పెల్లుబికాయి. ఒకవైపు ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ ప్రక్రియ పారదర్శకంగానే జరిగిందని చెబుతున్నప్పటికీ, విద్యా శాఖ దర్యాప్తులో తేలే నిజాలే కీలకం కానున్నాయి. అన్యాయం జరిగిన ప్రతి విద్యార్థికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**• డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో :**



నాగర్ కర్నూల్ జిల్లా పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర 13 వ అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించి ,అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ అమరవీరులకు ఈ వేడుకలు అంకితమని ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమైన రోజు అని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా, వివిధ శాఖలలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం చేసిన సంక్షేమాలను గణాంకాలతో చిన్నారెడ్డి గారు క్లుప్తంగా వివరించారు. విద్య, ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మన ప్రత్యేక గుర్తింపు వాటిని కాపాడుతూ భావితరాలకు అందించడం మన అందరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతలపై విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ,నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ,నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి,నాగర్ కర్నూల్ ఎస్పీపాటిల్ సంగ్రామ్‌సింగ్ గణపత్రావ్ జిల్లా అధికారులు, జిల్లా ప్రజలు, వనపర్తి మండల్ ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, ఎంట్ల రవి, పెద్దమందడి గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం--బి లో మంగళవారం ఉదయం తెలంగాణ 13వ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్ సిబ్బంది శ్రీనివాస్, రజనీకాంత్‌లతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, రాష్ట్ర ప్రజల జీవితాలు సుఖ సంతోషాలతో, వెలుగులతో నిండాలని ఆకాంక్షించారు. అలాగే వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రీ, పోస్ట్ మెట్రిక్ వసతిగృహాల్లో వసతిగృహ సంక్షేమ అధికారులు విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన వసతులు, విద్యా పురోగతి, క్రమశిక్షణ కోసం నిరంతరం కృషి చేస్తూ తెలంగాణ స్ఫూర్తితో సేవలందిస్తున్నామని తెలిపారు.



## పారిశుధ్య కార్మికులకు సరుకులు పంపిణీ

**టీ మీడియా,జూన్ 2, వనపర్తి బ్యూరో :**

వనపర్తి మండలం లోని కడుకుంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జెండా ఎగరవేసి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, నూనె సబ్బులు అందజేసిన, సర్పంచ్ గొబ్బూరు తిరుపతయ్య, ఉప సర్పంచ్ చిలుక,భరత్ సాగర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్, నవ భారత్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు

**టీ మీడియా,జూన్ 2 పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణములో పెబ్బేరు పట్టణ పార్టీ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ శ్రేణులు జెండా ఎగురవేసి తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించడం జరిగింది. తెలంగాణ ప్రస్థానంలో తెలంగాణ ఉద్యమంలో ఆనాటి ఉద్యమ పోరాటంలో పనిచేసిన ఉద్యమ నాయకులను గుర్తించి వారికి మండల నాయకులు ఆధ్వర్యంలో ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు మన్యం సౌజన్య మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పున్న విశ్వరూపం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రేస్వామి మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి గోపి బాబు ఎద్దుల సాయినాథ్ ఈశ్వర్ రాజశేఖర్ శ్రీధర్ రెడ్డి సహదేవుడు వేణు నరేష్ బాలస్వామి భారతి మహేష్ సీకే రాము ఉస్మాన్ బాలస్వామి రమేష్ రామకృష్ణ అఖిల్ చారి రాముడు రాజు మహబూబ్ కరణ్ నబి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు. వివిధ హోదాల ముఖ్య నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# టోల్‌ఫ్రీ నంబర్లతోనూ యూరియా బుకింగ్

- సరఫరా యాప్‌లో మార్పులు

**టి మీడియా, జూన్ 2 , హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, రైతులకు సులభంగా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం యూరియా పంపిణీ కోసం అమలు చేస్తున్న మొబైల్ యాప్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన ప్రభుత్వం, కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించింది. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తక్కువగా ఉన్న రైతులకు ఈ మార్పులు ఎంతో ఉపయోగపడనున్నాయి.

**యాప్ వినియోగంలో రైతుల ఇబ్బందులు**

యూరియా కోసం ముందస్తు బుకింగ్ తప్పనిసరి చేసిన తర్వాత రైతులు యాప్ ద్వారా నమోదు చేసుకోవాల్సి వస్తోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగం, యాప్ డౌన్‌లోడ్ చేయడం, రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం వంటి అంశాలు కష్టంగా మారాయి. సాంకేతిక సమస్యలు, ఇంటర్నెట్ లభ్యత లేకపోవడం వంటి కారణాలతో అనేక మంది రైతులు యూరియా బుకింగ్ చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.

**టోల్‌ఫ్రీ నంబర్ల ద్వారా బుకింగ్**

రైతుల సౌలభ్యం కోసం "యూరియా యాప్ టెలి సర్వీసెస్" పేరిట రెండు టోల్‌ఫ్రీ నంబర్లను ఏర్పాటు చేయనున్నారు. యాప్‌లో బుకింగ్ చేసుకోలేని రైతులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి ఈ టోల్‌ఫ్రీ




నంబర్లకు కాల్ చేసి యూరియా అవసరాన్ని నమోదు చేసుకోవచ్చు. రైతులు అందించిన వివరాలను అధికారులు నమోదు చేసి యాప్‌తో అనుసంధానం చేస్తారు. అనంతరం బుకింగ్ పూర్తైన సమాచారం రైతులకు తిరిగి ఫోన్ ద్వారా తెలియజేస్తారు. దీంతో యాప్ వినియోగం రాని రైతులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా బుక్ చేసుకునే అవకాశం పొందుతారు.

**మీసేవ కేంద్రాల ద్వారా సేవలు**

టోల్‌ఫ్రీ సేవలతో పాటు మీసేవ కేంద్రాల ద్వారా కూడా యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలు విస్తృతంగా ఉండటంతో రైతులు సులభంగా అక్కడికి వెళ్లి తమ అవసరాలను నమోదు చేసుకోవచ్చు. దీంతో డిజిటల్ పరిజ్ఞానం లేని రైతులు కూడా వ్యవస్థలో భాగస్వాములు కావడానికి అవకాశం లభిస్తుంది. రైతులకు అందుబాటులో ఉన్న సేవలను మరింత విస్తరించడం ద్వారా ఎరువుల పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ఎరువుల పంపిణీలో పారదర్శకతకు చర్యలు**

ఇప్పటివరకు ఎరువుల నిల్వలు వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ ముందుగా డీలర్లకు సమాచారం అందించేది. అయితే కొందరు డీలర్లు ఈ సమాచారాన్ని తమకు సన్నిహితులైన వ్యక్తులకు ముందుగానే తెలియజేయడం వల్ల వారు ఇతర రైతుల కంటే ముందుగా బుకింగ్ చేసుకొని యూరియా పొందుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సాధారణ రైతులు నష్టపోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇకపై ఎరువుల నిల్వల సమాచారం ముందుగా డీలర్లకు మాత్రమే ఇవ్వకుండా, యాప్ ద్వారా రైతులు, డీలర్లకు ఒకేసారి పంపించనుంది. దీంతో అందరికీ సమాన అవకాశాలు లభించడంతో పాటు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

**రైతు ప్రయోజనాలే లక్ష్యం**

యూరియా బుకింగ్ వ్యవస్థలో తీసుకొస్తున్న ఈ మార్పులు రైతులకు గణనీయమైన ఊరటనివ్వనున్నాయి. టోల్‌ఫ్రీ నంబర్లు, మీసేవ కేంద్రాల ద్వారా బుకింగ్ సౌకర్యం కల్పించడం వల్ల సాంకేతిక ఇబ్బందులు తగ్గనున్నాయి. అదే సమయంలో ఎరువుల నిల్వల సమాచారాన్ని అందరికీ ఒకేసారి పంపించడం ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది. రైతులకు సమాన అవకాశాలు కల్పిస్తూ, యూరియా పంపిణీని మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ చర్యలు దోహదపడనున్నాయి.

# అన్నామలై సంచలన నిర్ణయం

- అమిత్‌షాకు 5 పేజీల రాజీనామా లేఖ

**టీమీడియా జూన్2 ,చెన్నై:**



తమిళనాడు రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షులు కె. అన్నామలై తన పదవికి రాజీనామా చేస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ సమర్పించారు. దాదాపు ఐదు పేజీలతో కూడిన ఈ లేఖలో ఆయన తన నిర్ణయానికి గల కారణాలను వివరించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా పార్టీ అంతర్గత పరిణామాలు, వ్యక్తిగత కారణాల వల్లే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, అన్నామలై రాజీనామాను బీజేపీ అధిష్ఠానం తోసిపుచ్చింది. తమిళనాడులో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన నాయకత్వం అవసరమని స్పష్టం చేసింది. ఆయన రాజీనామాను ఆమోదించని అధిష్ఠానం, పదవిలో కొనసాగాలని కోరినట్లు సమాచారం. విజయ్ తమిళగా వెట్రి కజగం (టీవీకే) ను ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన తర్వాత తమిళనాడులో ఇది రెండవ ప్రధాన రాజకీయ పరిణామం.



## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో బిఆర్ఎస్

**టీ మీడియా, జూన్ 2 పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బి అర్ ఎస్ ఆద్వర్యంలో పెబ్బేరు ఉమ్మడి మండలంలోనే ఉద్యమ కాలం నాటి మొదటి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల దండలు వేసి ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ తెలంగాణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగ ఫలితమే ఈ తెలంగాణా అని అమరవీరులకు నివాళులు అర్పించిన గ్రామ బి అర్ ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జూన్ 2, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో సింగరేణి య ా జ వ ా న్య ం , ఎ ు ం కార్యాలయంలో,కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా రామాలయం చౌరస్తాలో అమరవీరుల స్తూపానికి ఘన నివాళు లర్పించారు. అలాగే ఠాగూర్ స్టేడియంలో ప్రొఫెసర్ జయశంకర్,బిఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి మందమర్రి జిఎం రాధాకృష్ణ ,పుర కార్యాలయంలో చైర్పర్సన్ గోడిసెల సంధ్యారాణి,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గం నాయకులు డాక్టర్ రాజా రమేష్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు,మున్సిపల్ కమిషనర్,కౌన్సిల్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,పట్టణ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే తూడి

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో :**


వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపాన్ని మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరులకు పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి. ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు, ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని, తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన కలలు కన్న స్వప్నాలను సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి నిమిషం పనిచేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవీరమేష్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కదిరే రాములు, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం లక్ష్యంగా పాలన..

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా

**టీ మీడియా,జూన్ 2 , ఖమ్మం:**





సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పెవిలియన్ గ్రౌండ్ వద్ద నున్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి నివాళులు అర్పించి, పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కమల్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1,187 ప్రభుత్వ పాఠశాలల్లో 61,065 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు, 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో రైతు భరోసా క్రింద 3,43,997 మంది రైతులకు రూ.270.93 కోట్ల నిధులు జమ చేశామని తెలిపారు. యాసంగి సీజన్‌లో 18,774 మంది రైతుల నుంచి 1,42,273 మెట్రిక్ టన్నుల ధాన్యం, 40,370 మంది రైతుల నుంచి 2,80,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకం క్రింద గత రెండున్నర సంవత్సరాలలో 8,858 మంది లబ్ధిదారులకు రూ.88.68 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. విద్యా రంగంలో జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఐదు ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 28 పీఎం శ్రీ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, మరమ్మతు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. పాలేరు నియోజక ప్రాంతంలో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం వైద్య కళాశాల శాశ్వత భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులకు భూ పట్టాలు అందించామని తెలిపారు. ప్రస్తుతం 1,12,442 సాధా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ఏడాది కాలంలో సుమారు 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద రూ.29 కోట్ల వ్యయంతో రోప్‌వే నిర్మాణ పనులు చేపట్టి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పాలేరు సరస్సు అభివృద్ధికి రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం అభివృద్ధికి రూ.2.50 కోట్లు, మధిర పెద్ద చెరువులో పర్యాటక సౌకర్యాల కల్పనకు రూ.6 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను, అమరవీరుల కుటుంబ సభ్యులను ఉప ముఖ్యమంత్రి సత్కరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పందిళ్లపల్లి, ఖమ్మం త్రివేణి పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థుల బృంద ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), రవాణా శాఖ రోడ్డు భద్రత అంశాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాతావరణశాఖ కూల్ న్యూస్..

- తెలంగాణకు భారీ రెయిన్ అలర్ట్

**టి మీడియా, జూన్ 2 , హైదరాబాద్:**



తెలంగాణకు వాతావరణశాఖ వర్షసూచన జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరబిక్ మహాసముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, లక్షద్వీప్ దీవులు, కేరళ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలు, అలాగే నైరుతి, పశ్చిమ-మధ్య, తూర్పు-మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని మిగిలిన ప్రాంతాలలోకి జూన్ 4 లోగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. నిన్న ఆగ్నేయ మధ్యప్రదేశ్, దాని పరిసర ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్న ఉపరితల చక్రవాక ఆవర్తనం.జ. ఈరోజు తూర్పు మధ్యప్రదేశ్ దాన్ని సమీపంలోని చత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. నిన్న ఆగ్నేయ మధ్యప్రదేశ్ నుండి దక్షిణ కేరళ వరకు కొనసాగిన ఉపరితల ద్రోణి.. ఈరోజు తూర్పు మధ్యప్రదేశ్ దాని సమీపంలోని చత్తీస్‌గఢ్ ప్రాంతంలోని ఉపరితల చక్రవాక ఆవర్తనం నుండి విదర్భ తెలంగాణ రాయలసీమ మీదుగా ఈశాన్య తమిళనాడు వరకు సగటు సముద్రం అట్ట నుండి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది.

**వర్షాలకు ఛాన్స్** ఈరోజు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. రేపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి రాష్ట్రంలోని చాలా జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రానున్న నాలుగు రోజులలో క్రమంగా రెండు నుండి నాలుగు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు 50 నుండి 60 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఓ ప్రకటన జారీ చేసింది.

# జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

- దేశవ్యాప్తంగా భారీ వర్షాలు: వాతావరణ శాఖ

**టి మీడియా, జూన్ 2 , ఢిల్లీ బ్యూరో :**



దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నాయి. భారత వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం జూన్ 4న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉంది. దీంతో దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అరేబియా సముద్రం మీదుగా తేమతో కూడిన గాలులు బలపడుతుండటంతో రుతుపవనాల కదలిక వేగవంతమవుతోంది. దీని ప్రభావంతో కేరళతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది. అయితే రుతుపవనాల ప్రారంభంతో పాటు పలు ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దేశంలోని వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలుల వేగం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని అంచనా వేసింది. దీంతో విద్యుత్ స్తంభాలు, తాత్కాలిక నిర్మాణాలు, వ్యవసాయ పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారుల సూచనలు పాటించాలని సూచించింది. ఉత్తరాదిలోని దిల్లీ- ఎన్‌సీఆర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో ఇటీవల నమోదైన తీవ్ర ఎండల నుంచి ఉపశమనం కొనసాగనుంది. ఆ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గత కొన్ని రోజులుగా అక్కడ గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినట్లు తెలిపింది. అదేవిధంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి మధ్య భారత రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తూర్పు భారతదేశంలోని బిహార్, ఝార్ఖండ్, బంగాల్?లో రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**తొలుత మే 26నే అంచనా**

ఇదిలా ఉండగా, తొలుత మే 26నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకవచ్చునని ఐఎండీ అంచనా వేసింది. అయితే, ఆ అంచనాలను మే 29న సవరించి, తదుపరి వారంలో రావచ్చునని పేర్కొంది. మరోవైపు, వాతావరణంలో ఏర్పడిన ఎల్? నినో పరిస్థితుల వల్ల ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. పసిఫిక్? మహా సముద్ర ప్రాంతంలో ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయని, జూన్?లో అవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్?లో బలపడే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు, తీవ్రమైన ఎండల ప్రభావంతో దేశం వేడెక్కిపోతోంది. మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రతకు బయటకు రావడానికి జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ఎండలతో అల్లాడిపోతున్న ప్రజానీకానికి మరికొన్ని రోజులపాటు నిరీక్షణ తప్పేలా లేదని వాతావరణ శాఖ చెబుతోంది. మరోవైపు, రెండుమూడు రోజుల తర్వాతైనా రుతుపవనాలు కేరళకు వస్తాయా అని కొందరు నిపుణులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఇక, రుతుపవనాల రాకతో వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కేరళలోని పలు ప్రాంతాల్లో ఆరెంజ్?, ఎల్లో అలర్ట్? జారీ చేశారు. మొత్తం 9 జిల్లాల్లో ఎల్లో అలర్ట్? జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.